మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పీ జానకీ ధరావత్

# పటిష్ట బందోబస్తు..

- సీఎం పర్యటనకు పోలీస్ శాఖ సన్నద్ధం
- అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ జానకి ధరావత్
- హెలిప్యాడ్, సభా ప్రాంగణాలు, రిజర్వాయర్ ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన
- 1,406 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు

**జడ్చర్ల జూన్4, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించి పోలీసుశాఖ చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.జానకి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కర్వెన, ఉదండపూర్ రిజర్వాయర్, జడ్చర్ల పట్టణంలోని పబ్లిక్ మీటింగ్ ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జడ్చర్ల లోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బ్రీఫింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ

–మిగతా4లో..




## సీఎం పర్యటన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్


పోలీస్ పహారా మధ్య మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**మక్తల్,జూన్4 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువా రం సాయంత్రం మక్తల్ పర్యటన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు హౌస్‌అరెస్ట్ చేశారు. సీఐ రామ్‌లాల్ ఆధ్వర్యంలో పోలీసులు ఉదయం చిట్టెం ఇంటికి వెళ్లి గృహనిర్బంధం చేశారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతలపథకంలో భూ నిర్వాసితుల తరపున మాజీ ఎమ్మెల్యే ఆందోళన చేపడతారని ముందస్తు సమాచారం ఉందని పోలీసులు తెలిపారు. భూత్పూర్ జలాశ యం నుంచి అక్రమంగా నీళ్లు తీసుకొని, గ్రావిటీ కెనాల్ ద్వారా కాకుండా పైప్‌లైన్ ద్వారా కొడంగల్‌కు తరలిస్తున్నారని, దీంతో మక్తల్ రైతుల నోట్లో మట్టికొడుతున్నారని చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై సీఎం పర్యటనను అడ్డుకుంటారన్న సమాచారంతో ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఇంటి చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. ఈ కార్యక్రమంలో నవీద్‌ఫాషా, వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మిరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష ఎకరాలకు సాగునీరందిస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి
- ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి
- కాట్రేవుపల్లి వద్ద ప్యాకేజ్ 1 పంప్ హౌస్ పనులలపై ఆరా..
- కాంక్రీటు పనులు ప్రారంభించాలని ఆదేశం
- బ్యారేజీ పనుల పురోగతి ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్ పరిశీలన


ఫొటో గ్యాలరీని వీక్షిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మక్తల్, జూన్ 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి మక్తల్ పర్య టనలో భాగంగా మక్తల్,నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. భీమా, కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు గురు వారం సీఎం మక్తల్ సందర్శించారు. బెంగళూరు నుంచి కర్ణాటక మంత్రి బోసు రాజుతో కలిసి నేరుగా మక్తల్ చేరుకున్న సీఎంకు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదరరాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని సీఎం వీక్షి ంచారు. మక్తల్ , నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం, భీమా, కృష్ణా నదులపై ప్రతిపాదిత బ్యారేజీ పనుల పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్ ద్వారా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్కడ నుండి నేరుగా కాట్రేవుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలించడానికి మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్,నారాయణ పేట, కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్1 పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్యాకే జ్ 1లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకొని, కాంక్రీ టు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సీఎం అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటి పారుద ల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారా వు, మంత్రి వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, ఇరిగేష న్ కార్యదర్శి శ్రీధర్, చీఫ్ ఇంజనీర్ ఏ.సత్యనారాయణ రెడ్డి, ఎస్ఈ హెచ్. టి.శ్రీధర్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మాన స,కౌన్సిల ర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ రవికుమార్, మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి ఏఎంసీ డైరెక్టర్లు, ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ గణేష్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డెం దొడ్డి పంపుహౌస్ పరిశీలన



**గద్వాల జూన్ 4, ప్రభాతవార్త:** జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి జలాశయం సామర్థ్యాన్ని 11 లేదా15 టీఎంసీలకు పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పంపు హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి జిల్లాకు అవసరమైన నీటి వనరుల సామర్థం పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను వివరించారు. ముఖ్యంగా గూడెం దొడ్డి ప్రాజెక్టు 15 టిఎంసిలకు పెంచడం, ర్యాలంపాడు సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి స్టోరేజ్ నిలువ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని అలాగే మల్లమ్మ కుంట భూసేకరణ పనులను చేపట్టాల్సిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తదితరులు బొకేలు, మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్టేజ్1 గుడ్డెం దొడ్డి పంపు హౌస్ వద్దకు చేరుకొని మంత్రులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై పిపిటి ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టుల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినట్లు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, కర్నాటక మంత్రి బోసురాజు, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సీఈ రహీముద్దీన్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే వనపర్తిని మోడల్‌గా తీర్చిదిద్దుతా

- భూములను ఆక్రమించుకోవడం అప్రజాస్వామిక చర్య
- నామినేషన్ వేయకముందే సెల్ఫ్ డిక్లరేషన్
- మహిళల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

4


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

## రెండేళ్ల తర్వాత ప్రాజెక్టులు గుర్తొస్తున్నాయా ?

- రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే..
- మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి
- వెల్దండలో బీఆర్ఎస్ సభ్యత్వాల నమోదు

4

## ప్రజలకు అందుబాటులో కోర్టు నిర్మించాలి

- స్థల ఎంపికలో ప్రభుత్వానికి విజన్ లేదు
- న్యాయవాదుల ఆందోళనలకు మద్దతు
- పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ

4























# జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

**సీఎంకు జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కో ఆర్డినేటర్‌ల వినతి**



మాట్లాడుతున్న డా. వద్యావత్ రమేష్ నాయక్

**జడ్చర్ల, జూన్ 4, ప్రభాతవార్త :** జడ్చర్లను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన సమితి కోఆర్డినేటర్లు కోరారు. మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో జడ్చర్ల రెవెన్యూడివిజన్ సాధనసమితి కో ఆర్డినేటర్లు డా. వద్యావత్ రమేష్ నాయక్, బూర్గుపల్లి కృష్ణ యాదవ్‌లు ఏర్పాటుచేసిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ జడ్చర్లనియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేస్తూ నేడు జడ్చర్ల పట్టణానికి వస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి జడ్చర్ల రెవెన్యూ జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించుటకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల నియోజకవర్గం వ్యాపార, పారిశ్రామిక పరిపాలనపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, అయినప్పటికీ రెవెన్యూ డివిజన్‌హోదా లేకపోవడంవల్ల ప్రజలు అనేకఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు జడ్చర్లకు రెవెన్యూ డివిజన్ హోదా కల్పించాలని కోరుతున్నారని, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కో ఆర్డినేటర్లు డా. వద్యావత్ రమేష్ నాయక్, బూరుగుపల్లి కృష్ణ యాదవ్, ఫకీర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఫకీర్ జహంగీర్ పాషా, బీజేపీ పార్టీ జిల్లా నాయకులు, రమేష్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, ధర్మసమాజ్ పార్టీ నియోజవర్గం అధ్యక్షుడు రంగయ్య మహారాజ్, పెద్ద అదిరాల నరసింహులు కురుమ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

**లింగాల, జూన్ 4, ప్రభాతవార్త :** మండలంలోని 23 గ్రామపంచాయతీలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు చెపట్టినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణలో భాగంగా వివిధ గ్రామ పంచాయతీల సర్పంచుల అధ్యక్షతన ఆయా గ్రామ సచివాలయాలలో గ్రామ సభలు నిర్వహించారు. లింగాలలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య అధ్యక్షతన జరిగినగ్రామసభలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలాలు, సందేశాలు ప్రతి ఇంటికి చేరాలని సూచించారు. తొలిరోజు మండలంలో 7 గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వార్డుసభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొనగా పలు సమస్యలను అధికా రుల దృష్టికి గ్రామస్తులు తీసుకొని వచ్చారు. ఓటరు జాబితా సవరణ, వానకాలం సన్నద్ధత, పారిశుధ్య నిర్వహణ, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నీటి సరఫరా, ఘన పదార్థాల నిర్వహణ, చెరువులు జలవనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం వాటి సంరక్షణపై గ్రామ సభలలో ఆయాశాఖల అధికారులు అవగాహన కల్పించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపిఓ రాముడు, ఎంఈఓ బషీర్ అహ్మద్, ట్రాన్స్‌కో ఎఇ అప్పలనాయుడు, ఈజీఎస్ ఏపీఓ ఇమామ్ అలీ, ఏటీఎం విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# డిఈఈసెట్ ధ్రువపత్రాల పరిశీలన

**నేడు చివరి రోజు పత్రాల పరిశీలన**

**మహబూబ్ నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిఈఈసెట్ 2026 లో ఉత్తీర్ణత సాదించిన విద్యార్థుల మొదటి సంవత్సరం తెలుగు / ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియంలో అడ్మిషన్ కొరకు వారి ధ్రువపత్రాల పరిశీలన మూడు రోజుల నుండి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించినట్లు మహబూబ్ నగర్ జిల్లా డైట్ కళాశాల ప్రిన్సిపల్ వివరించారు. మూడవ రోజు 1800 మంది అభ్యర్థులకు 1156 మంది అభ్యర్థులు హాజరైనట్లు డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ మేరాజ్ ఉల్లా ఖాన్ తెలిపారు. ఇప్పటివరకు హాజరుకాని అభ్యర్థులు నేడు చివరి రోజు (05.06.2026) సాయంత్రం 5.00 గంటల లోపు తమ ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన కొరకు నాలుగు కౌంటర్లు ఏర్పాట్లు చేశామని వివరించారు. అనేక కారణాలవల్ల, సరైన ధ్రువపత్రాలు లేని, అభ్యర్థులు పూర్తి సర్టిఫికెట్లతో పరిశీలనకు హాజరై పరిచిన చేయించుకొనుటకు అవకాశం కలదు అని జిల్లా విద్యా శిక్షణ సంస్థ, ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తేవాలని ఆకాంక్షించారు. మరిన్ని వివరాలకు అంతర్జాలంలో టీజీడిఈఈ వెబ్సైట్లో సంప్రదించాలని ఆకాంక్షించారు. వివరాలకు 949993714. నెంబర్ ని సంప్రదించగలరని సూచించారు.

# సింగిల్ విండో డైరెక్టర్ మృతి

**ఉప్పునుంతల, జూన్ 4 ప్రభాతవార్త :** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ( సింగిల్ విండో డైరెక్టర్) బోడ లింగమయ్య యాదవ్ అకాల మృతి చెందాడు. మండలంలోని రాయిచేడ్ గ్రామానికి చెందిన. బోడ లింగమయ్య యాదవ్ బుధవారం రాత్రి భోజనం చేసిన తదుపరి నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి సమయంలో ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు గ్రామస్తులు వివరించారు. మృతునికి భార్య మల్లమ్మ, ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి ఉన్నారు.



మృతదేహానికి నివాళులు

అర్పిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఎమ్మెల్యే పరామర్శ....**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగల్ విండో డైరెక్టర్ బోడ లింగమయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ రాయిచేడ్ గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పార్టీ కుటుంబానికి అండగా నిలుస్తుందని మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. ప్రమార్శించిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు అచ్చంపేట విజయ డైరీ చైర్మన్ నరసయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ మడ్డు నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, సింగిల్ విండో సిఇఒ కొత్త రవీందర్ రావు, స్థానిక నాయకులు అనందు తదితరులు ఉన్నారు.

## నాయకులు, కార్యకర్తలు

# సమన్వయంతో పనిచేయాలి

**నవాబుపేట, జూన్ 4 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని మాజీ డీసీసీ అధ్యక్షులు జనంపల్లి దుష్యంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో గ్రా మాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ గుర్తింపును ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం సీనియర్స్ జూనియర్స్ విషయంలో అంతర్గతంగా మనస్పర్ధలతో ఐక్యతను కోల్పోవద్దని నేడు ఉదండాపూర్ రిజర్వాయర్లో జరిగే సీఎం సభకు అత్యధిక జనాభాను గ్రామాల్లో నుండి తరలించాలని కార్యకర్తలు సమన్వయంతో పనిచేసిన వారికి సుముచిత స్థానం పార్టీ పదవులు కట్టబెడుతుందని సీనియర్ జూనియర్ అని తేడా లేకుండా ఎవరు పార్టీ కోసం పనిచేస్తారో అధిష్టానం గుర్తిస్తుందని దీంట్లో ఎలాంటి అపోహాలు ఉండరాదని త్వరలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏఎంసి చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, నీలకంఠం నీలకంఠం, జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీలు బంక వెంకటయ్య ఆనంద్, సీనియర్ నాయకులు నవాజ్ రెడ్డి, గుండేటి యాదయ్య, భూపాల్ రెడ్డి తానేం సురేష్, పోమాల్ సర్పంచ్ వెంకటేష్, రవికిరణ్, కొత్తగొల్ల బాలరాజ్, మాధవులు, రవీందర్ రెడ్డి ఆనంద్ కొల్లి నర్సింలు శిర్ప సత్యం, అమ్మ పూర్ నర్సింలు, రాజు, హమీద్, నరేష్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ డీసీసీ అధ్యక్షులు జనంపల్లి దుష్యంత్ రెడ్డి

# సహజ సంపదను తోడేస్తున్నారు

**పట్టపగలే టిప్పర్లు హిటాచిలతో ఇసుక తరలింపు**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**నవాబుపేట, జూన్4 ప్రభాతవార్త:** నవాబుపేటకు కూతవేటు దూరంలో అమ్మపూర్ వాగులో సహజసిద్ధంగా ఏర్పడిన ఇసుకను పట్టపగలే హిటాచీలు ఎక్స్వేటర్లు జెసిబిలు భారీ టిప్పర్లతో తోడేస్తున్నారు. మండల పరిసర ప్రాంతాల ఇసుక వ్యాపారులకు కల్పతరువుగా మారాయి. రాత్రిపూట ఎక్స్‌వేటర్ హిటాచీలు జెసిబి లతో ఇసుకను ధర్పల్లి నుండి అమ్మ పూర్ కి వెళ్లే రోడ్డుకు మధ్య బ్రిడ్జి సమీపం లో చౌటపల్లి లోని వాగులో సహజ సంపదను తోడి తమకనుకూలమైన ప్రాంతాలకు తరలిస్తున్నారు. బేరం కుదిరిన తర్వాత డంపు చేసిన ఇసుకను మరోచోటుకు రవాణా చేస్తున్నారు. ఆదాయం బాగుండటంతో వ్యాపారులు వాగులో ఇసుక మేట కనపడితే చాలు తోడేస్తున్నారు. దీంతో అమ్మాపూర్ వాగులో ఇసుక ఖాళీ అవుతోంది. ఈక్రమంలో ఎటుచూసినా గుంతలు పెద్దపెద్ద బావిని తలపించే విధంగా ఇసుక గుహలు దర్శనమిస్తున్నాయి. మిగిలిన న్యాచురల్ ఇసుకను టిప్పర్లతో హిటాచీలు జెసిబి లతో రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు పట్టపగలే తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కొరవడటంతో ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుకను తోడేస్తే వాగుకు అనుకొని ఉన్న తమ భూములు కోతకు గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించుకున్న ప్రయోజనం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పొలాల కింద ఇసుక తీయవద్దని వ్యాపారులను ఎవరైనా అడ్డుకుంటే వాగులో ఇసుక తవ్వుతున్నాం. ఇందులో మీకేం సంబంధం అంటూ దౌర్జన్యం చేస్తున్నారని సమీప పొలాల రైతులు వాపోతున్నారు. ఇలా ఇసుకను తవ్వేస్తే పొలాల్లోని బోరు బావులు సైతం ఎండిపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని ఇసుక అక్రమాలను కట్టడి చేయాలంటూ కోరుతున్నారు.



టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్న దృశ్యం



హిటాచిలతో ఇసుక తోడుతున్న దృశ్యం

# పెట్టుబడులకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించాలి

**అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న**

**అమరచింత జూన్ 4, ప్రభాత వార్త :** రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు, కే రాజన్న మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమ ప్రభుత్వాలు అని గొప్పలు చెప్పుకుంటున్న రైతు ఎరువుల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను విపరీతంగా పెంచారని పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల వల్ల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేట సంస్థలకు దారా దత్తం చేసుకోవడానికి పూనుకున్నారని ఆయన అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ఎరువుల ధరలను తగ్గించి రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, రైతుల సమస్యలు పరిష్కారానికై జూన్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, వాసారెడ్డి, భీమన్న, రంగారెడ్డి, చంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు, వెంకటేష్, రాములు, మోహన్, ఆంజనేయులు, తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.




అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

# తాగునీరు పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**వర్షాకాలం రాబోతోంది అధికారులు ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి**

**ఖిల్లా గణపురం జూన్ 4, ప్రభాతవార్త:** వర్షాకాలం ప్రారంభమవుతుందని అధికారులు ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడకుండా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పర్వతాపురం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటిని వృధా చేయొద్దని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతతో పాటు గ్రామంలో అక్కడక్కడ కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వరద నీటిని భూమిలోకి పంపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన జిల్లాలో సాగునీరు కాలువల ద్వారా వస్తుండడంతో రైతులు ఎక్కువగా వరి సాగు చేస్తున్నారని జిల్లాలో 2 లక్షల 70 వేల ఎకరాల సాగు చేస్తూ మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి సాధించామని దీంతోపాటుగా రైతులు ఆరుతడి పంటలతో పాటు పామ్ ఆయిల్ తోటలను సాగు చేసే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మే 13 2017 సంవత్సరం నుండి 2026 మధ్యకాలంలో భర్తలు మరణించిన 18 ఏళ్ల నుండి 59 సంవత్సరం మధ్యలో ఉన్న వితంతువులు ఎన్ ఎఫ్ బి ఎస్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వారికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని ఆయన చెప్పారు. రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బడిబాటతో పాటు బాల్య వివాహాల నిర్మూలన మొక్కల పెంపకము తో పాటు అనేక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మహేందర్ డిపిఓ రఘునాథరెడ్డి ఎంపీడీవో విజయసింహారెడ్డి డిహెచ్ఎస్ఓ విజయభాస్కర్ రెడ్డి వ్యవసాయ అధికారి మల్లయ్య ఎస్సై వెంకటేష్ పలువురు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**అమరచింత జూన్4, ప్రభాతవార్త:** విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ రవికుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి వనపర్తి జిల్లా కన్వీనర్, కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల పెండింగ్ రియంబర్స్మెంట్ ఫీజులు చెల్లించకపోవడం వల్ల ఆయా కాలేజీ యజమాన్యాలు విద్యార్థులకు మెమోలు, టీసీలు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ యజమాన్యాలు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడమల విద్యార్థులు మానసికంగా ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తున్న విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల వేసవి సెలవులు ఈనెల 12 ముగుస్తున్నాయని కాలేజీలు ప్రారంభమైన ఫీజులు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించకుంటే బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, బండి పెద్ద రాములు, సాకలి శ్రీను, గొల్ల నరసింహులు, కురుమన్న, పెద్ద నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్‌కు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చుకుందాం : తహసీల్దార్ ఎల్లన్న

**చిన్నచింతకుంట, జూన్4 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చుకోవాలని తహసిల్దార్ ఎల్లన్న పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకలెక్టర్ ఆదేశాలనుసారం మండలంలో చిన్నచింతకుంట, ఎదులాపూర్, అల్లీపూర్, పల్లమర్రి, సీతారాంపేట గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా అల్లిపూర్‌లో గ్రామసభకు ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన గాను అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకోవాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురాగా గ్రామస్తుల సహకారంతో ఇసుకను అక్రమంగా తరలింపును అడ్డుకోవచ్చని అధికారులు తెలిపారు. పల్లమర్రి గ్రామంలో గ్రామ సభలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు ఎంఈఓ మురళి కృష్ణ వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ బడులను చేర్పించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనంగాను గ్రామ సర్పంచ్, అధికారులు సమ న్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నచింతకుంట, ఎదలాపూర్, సీతారాంపేట గ్రామసభలో అధికారులు పాల్గొని గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సర్పంచ్, అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రత్యేక అధికారులు సూచించారు. అల్లిపూర్ గ్రామ సభలో గ్రామ సర్పంచ్ శారద లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ నిరంజన్, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



అల్లిపూర్‌లో గ్రామసభలో మాట్లాడుతున్న తహసిల్దార్ ఎల్లన్న

## చేయూత పెన్షన్లపై

# ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం



కృష్ణయ్య

**అచ్చంపేట, జూన్, 4 ప్రభాతవార్త:** చేయూత పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులకు ఆగస్టు నుండి నేరుగా బ్యాంకు ఖాతాలో వే యడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటను స్వాగతిస్తున్నాం అని సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షు డు పాపిశెట్టి కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. చేయూత పెన్షన్లు పొందుతున్న వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాలల్లో పం చాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్లు లబ్ధిదారులకు తంబ్ వేసి నగదు చెల్లింపు ఇచ్చేవారు ఒక్కొక్కసారి తంబు రాక సిగ్నల్ లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఇవన్నీ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వెయ్యడం ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం అని వారు తెలిపారు. వృద్ధుల పెన్షన్లు ఇక ఎప్పుడైనా బ్యాంకు వెళ్ళి తెచ్చుకోవచ్చు అని ఆయన సూచించారు.

# బీడీ ప్యాకింగ్ కూలి రేట్లు పెంచాలి



డిమాండ్ నోటీసులను అందజేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, జూన్ 4 ప్రభాతవార్త :** వివిధ బీడీ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న బీడీ ప్యాకింగ్ కూలి రేట్లు పెంచాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు దేవదానం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని వస్తాద్ బీడీ ఫ్యాక్టరీ మేనేజర్ ఈశ్వర్ సింగ్, చంద్రమార్క్ బ్యూటీ ఫ్యాక్టరీ మేనేజర్ వెంకటేష్‌లకు డిమాండ్ నోటీసులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక మారు బీడీ కూలి పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం బీడీ ప్యాకింగ్ కార్మికులకు పరిస్థితులు అనుగుణంగా కూలి 15 రూపాయలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కూలిరేట్లు పెంపుతో పాటు బీడీ ప్యాకింగ్ కార్మికులకు పిఎఫ్‌కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో బీడీ ప్యాకింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గోపిరెడ్డి, కార్యదర్శి బ్రహ్మం, కోశాధికారి రఫిక్, టాకింగ్ వర్కర్ బిసన్న, సందడి రవి తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూర్ పంచాయతీ

# కార్యదర్శిగా మూడవత్ బొజ్జి



వెల్టూర్ పంచాయతీ కార్యదర్శి

బొజ్జిని సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్

**ఉప్పునుంతల, జూన్ 4 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు పంచాయతీ కార్యదర్శిగా మూడవత్ బొజ్జి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఉమా శంకర్ ఇటీవల జరిగిన బదిలీ లో అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో అమ్రాబాద్ మండలం మాధవన్ పల్లి గ్రామంలో పనిచేసిన మూడవ బొజ్జి బదిలీపై వచ్చారు. పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన మూడవత్ బొజ్జి ని గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మూడవత్ బొజ్జి బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, ఉప సర్పంచ్ ఉప్పరి మల్లయ్య, వార్డు సభ్యులు బూరం నరేష్ యాదవ్, సుంకరి మౌనిక నాగరాజు, గుద్దటి పార్వతమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, మాజీ వార్డు సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# సంస్థాగత బలోపేతమే లక్ష్యం

**బీజేపీ శిక్షణ మహా అభియాన్ ప్రారంభం**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**నారాయణ పేట, జూన్ 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ద్వారకా స్కూల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ జిల్లా స్థాయి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంజి రెడ్డి, క్రాంతి కిరణ్, నాగురావు నామాజీ, డా. ప్రకాశ్ రెడ్డి ప్రో॥ రెడ్డి కిషోర్ రెడ్డి తదితర రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తల బాధ్యతలు, ప్రజాసేవలో నాయకత్వ లక్షణాలు, సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై శిక్షణ అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ఇటువంటి శిక్షణా శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మురళీధర్, రతంగ్ పాండు రెడ్డి, కొండయ్య, పూనమ్ చంద్ లాహోటి, రఘురామయ్య, ప్రతాప్ రెడ్డి, బస్వరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బలరాం రెడ్డి, లక్ష్మీ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ శ్వేతా యాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల జీఆర్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్‌తో పాటు జిల్లా, మండల, పట్టణ పదాధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

**నారాయణ పేట, జూన్ 4 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా చిన్న పోర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ గాండ్ల నికిత ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అనేది ఒక్కరి వల్ల సాధ్యం కాదని, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సమానమేనని, అందరి సహకారంతోనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామ ప్రజలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాల హెడ్‌మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని అధికారులను కోరారు. అగ్రికల్చర్ ఏఈఓ బేగం మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిరైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీనమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది వర్షపాతం లోటు ఉన్నందున రైతులు వర్షాధార పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామంలో ఇప్పటికే చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి సర్పంచ్ గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం రైతు వేదిక వద్ద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఫీ, మాజీ సర్పంచ్ మాలి పటేల్ రవీంద్ర రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గాండ్ల నికిత ప్రశాంత్

## పంచాయతీ కార్యదర్శులు నియామకం

**ఉప్పునుంతల, జూన్4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బదిలీ ల ప్రక్రియలో భాగంగా మండలంలో 7మంది పంచాయితీ కార్యదర్శులు బదిలీపై వెళ్లగా, నూతనంగా 6మంది పంచాయితీకార్యదర్శులు బదిలీపై వచ్చారు. పిరట్వాన్ పల్లి పంచాయతీ కార్యదర్శిగా కాసోజు హరి ప్రసాద్, వెల్టూరు పంచాయతీ కార్యదర్శిగా మూడవత్ బొజ్జమ్మ, మామిళ్ళపల్లి సత్యనారాయణ, కంసానిపల్లి తాండపంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసులు, కొరటికల్ పంచాయతీ కార్యదర్శి జాలల్ల మహేష్, తిప్పాపూర్ పంచాయతీ కార్యదర్శిగా లక్ష్మణ్, పూర్య తాండ పంచాయతీ కార్యదర్శిగా ఖాజా సుద్యాద్దిన్ లు బాధ్యతలు స్వీకరించారు.

**బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులు..**

మండలంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో భాగంగా 7మంది బదిలీపై వెళ్లారు. వెల్టూర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఉమా శంకర్ అచ్చంపేట మండలం నడింపల్లికి, పిరట్వాన్ పల్లిలో పనిచేసిన మహేష్ బిజన పల్లి మండలం వట్టెం గ్రామానికి బదిలీపై వెళ్లారు. పూర్య తండా పంచాయతీ కార్యదర్శి ఎడ్ల గణేష్ అచ్చంపేట మండలం ఎద్దు మిట్ట తండాకు, మామిళ్ళపల్లి పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ అచ్చంపేట మండలం చెదురు బాయి తండా పంచాయతీ కార్యదర్శి గా, మర్రిపల్లి పంచాయతీ కార్యదర్శి తిప్పాపూర్ పంచాయతీ కార్యదర్శి గా, తిప్పాపూర్ పంచాయతి కార్యదర్శి పనిచేసిన కన్నోజు సురేష్ ప్రసాద్ అచ్చంపేట మండలం శివారు తండాకు బదిలీపై వెళ్లారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న ప్రభుత్వం

**నారాయణపేట, జూన్4 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపాలిటీ 14వ వార్డులో నిర్మాణం పూర్తిచేసుకున్న రేష్మాబేగం మహమ్మద్ జాఫర్ తాజ్ ఇందిరమ్మ ఇంటిని మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వార్డు కౌన్సిలర్ ఎల్.అరుణ మనోహర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శంకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కలసాకారమవుతోందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో 14వ వార్డుకు 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, వాటిలో ఇప్పటికే 16 ఇండ్ల నిర్మాణం పూర్తై లబ్ధిదారులకు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. మిగిలిన ఇండ్ల నిర్మాణ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. పేట పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పేదల సంక్షేమం కోసం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. సలీం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహిమూద్ ఖురేషి, సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్, భీంచందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రమేష్, పళ్ళ అనిల్, యూసుఫ్ తాజ్, వెంకటేష్ గౌడ్, ఎరుకలి వెంకటయ్య, జబ్బార్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన నాయకులు

## నాగరాజ్‌గౌడ్‌ను సన్మానించిన నాయకులు

**అమరచింత జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గీతా పారిశ్రామిక సొసైటీ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియమించారు. గురువారం స్వగ్రామం అమరచింత పట్టణానికి విచ్చేసిన సందర్భంగా అమరచింత పట్టణానికి సంబంధిం చిన అఖిలపక్షం నాయకులు నూతనంగా తెలంగాణ గీతా పారిశ్రామిక కార్మిక కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన కేశం నాగరాజుగౌడ్‌ను అఖిలపక్షం నాయకులు శాలువా పూ లమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేశవ్ నాగరాజుగౌడ్ మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా అవకాశం ఇచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. అమరచింత మండలానికి సంబంధించిన అభివృద్ధిని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో నా వంతుగా సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.


రాష్ట్ర వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ ను సన్మానిస్తున్న దృశ్యం

## ఫర్టిలైజర్‌షాప్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జూన్ 4 ప్రభాతవార్త :** జడ్చర్ల మండల పరిధిలోని లింగంపేట్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎన్.లక్ష్మయ్య కు చెందిన శ్రీ సాయి సీడ్స్ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్ షాప్ ను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తన డబ్బులతో కొందరు రైతులకు విత్తనాలు ఎరువులను కొనిచ్చారు. గ్రామానికి చేరుకున్న లక్ష్మారెడ్డికి డోలు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, లింగంపేట్ గ్రామ సర్పంచ్ బాలు, మాజీ సర్పంచ్ హైమావతి వెంకట్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ గోపాల్, నాయకులు ప్రణీల్ చందర్, శంకర్ నాయక్, ఇంతి యాజ్ ఖాన్, నాగిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, కరాటేశ్రీను, శ్రీను నాయక్ ఈ. శ్రీను, పార్టీగ్రామ నాయకులు వెంకటస్వామి, నిరంజన్, మహేష్, కృష్ణా ఇతర నాయకులు పాల్గొన్నారు.


ఫర్టిలైజర్ షాప్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

## స్వయం ఉపాధిలో రాణించాలి ; మాజీ మంత్రి సబిత

**వెల్దండ, జూన్ 04 ప్రభాతవార్త:** స్వయం ఉపాధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించుకొని మరింత మందికి ఉపాధి కల్పించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లు అన్నారు. మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై అశోక్ టీ హోటల్‌ను గురువారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పుట్టా రాంరెడ్డి, నాయకులు అనిల్ కుమార్, వెంకటయ్య గౌడ్, నిరంజన్, యాదగిరి, లింగం ముదిరాజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.


టీ హోటల్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

# జన్మనిచ్చిన గ్రామం రుణం తీర్చుకుంటా

**మంగంపల్లి గ్రామాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతా**

**మంగంపల్లి గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెగారెడ్డి

**పెద్దమందడి, జూన్ 4 ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దమందడి మండలం మంగం పల్లి గ్రామంలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత బాల్యవివాహాల నిర్మూలన వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు పరిసరాల పరిశుభ్రత వన మహోత్సవం జల సంరక్షణ పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరుల అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించింది ప్రజల మెప్పు పొందుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పైనే సీఎం తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. కేవలం వనపర్తి నియోజకవర్గంలోని మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.30 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఐదు లక్షల రూపాయలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రజా ప్రభుత్వం రూ. 10 లక్షలకు పెంచిందన్నారు. పేద ప్రజలు విద్యుత్ భారం ఇబ్బందులు పడకుండా 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. అదేవిధంగా రైతులకు రైతు భరోసాతో పాటు రెండు లక్షల రుణమాఫీ చేసి అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేసి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారుట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు. తన సొంత గ్రామమైన మంగంపల్లిని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పైలట్ గ్రామంగా ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. మంగంపల్లి గ్రామంలో ఒక్క పూరిగుడిసా కూడా లేకుండా అన్ని పక్క ఇండ్లే ఉండే విధంగా ఇద్దరమ్మాయిల పథకం ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నూతన గ్రామపంచాయతీ అంగన్వాడీ భవనాలతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలను కూడా పూర్తి చేశామన్నట్లు తెలిపారు గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేయడం కోసం తన వంతుగా రూపాయల 10 లక్షలు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ ద్వారా మరో రూపాయల 10 లక్షలు తెప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగంపల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి సిఎస్ఆర్ నిధులతో సోలార్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు గ్రామంలో ఏ కార్యం జరిగిన ఐదు మొక్కలు నాటే పద్ధతిని ప్రారంభించాలని తద్వారా మన గ్రామాన్ని మోడల్గా తీర్చినందుకు అడుగులు వేయాలని సూచించారు. రైతులు కూడా కేవలం వరి మాత్రమే కాకుండా పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని సూచించారు. పామ్ ఆయిల్ వంటి తోటలను పెట్టేందుకు మగ్గు చూపాలి అన్నారు మహిళలు కూడా ఏదైనా వ్యాపారం చేసేందుకు ముందుకు వస్తే రుణాలు సదుపాయాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మంగంపల్లి గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులందరూ ఉపాధి హామీ కింద ఇంకుడు గుంతలు తీసుకుంటామని తెలియజేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మంచి నిర్ణయం తీసుకున్న గ్రామ పాలకవర్గాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయని అన్నారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 50 ఏళ్ల లోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూపాలు 20వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన ఓటర్ల అందరిని జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉన్నాయని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి చదివించాలని సూచించారు. అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయకుండా ఉన్నత చెరువులు చదివించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చాయని కాబట్టి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలు చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖుల చేతుల మీదుగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపీడీవో పరిణత, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటస్వామి సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు

**ఉప్పునుంతల, జూన్ 4 ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రభుత్వ హయాంలో గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగాయని ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు అనేకమన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో మరింత గ్రామాల్లో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అనంతరం గ్రామసభకు హాజరైన మండల స్థాయి అధికారులు శాఖల వారీగా ప్రజలకు అవగాహన కల్పించారు. తాగునీటి సరఫరా, నాణ్యత, రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు, క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం జరిగేలా చూడాలని మండల పంచాయతీ అధికారి వెంకటేష్ వివరించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ వివరించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో మండల విస్తీర్ణ అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన వివరించారు. అదేవిధంగా మండలంలోని జప్తి సదగోడు సర్పంచు బీంపాకుల గెలవమ్మ, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బరిగేల శ్రీకాంత్, కంసానిపల్లి సర్పంచు చీమర్ల లలిత వెంకటేశ్వర్లు, కంసానిపల్లి తాండ సర్పంచు వాల్య నాయక్, కొరటికల్ గ్రామ సర్పంచ్ ఆర్కపల్లి జగదాంబ దాస్ ఆధ్వర్యంలో గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి సునీత, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, ఉప తహసీల్దార్ రమేష్, మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, ఆర్డబ్ల్యూ ఎస్ అధికారి బలరాం నాయక్, విద్యుత్ ఏఇ కొండలు, పిఆర్ ఎఇ మహేష్, ఐకెపి ఎపిఎం బాలచందర్, ఈజీఎస్ ఏపీఓ పర్వతాలు, మండల విస్తీర్ణ అధికారులు మంజుల, రాఘ సంధ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ బిపాసా, పావని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, అల్లాజీ, నాగేష్, సురేష్, కల్పన, మహేష్ కుమార్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, కట్ట శేఖర్ రెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు, ఈజీఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది , జిపిఓ లు ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : కొర్ర రమేష్

**ఉప్పునుంతల, జూన్4 ప్రభాతవార్త :** మండలంలోని రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ రైతులకు సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతులకు ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీ పథకాలు అందవని, రైతులు తక్షణమే వారం రోజుల్లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. మండలంలో ఇప్పటివరకు 68 శాతం మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, మిగిలిన రైతు సత్వరమే తమ సమీపంలో ఉన్న మీ సేవలో గాని, క్లస్టర్ పరిధిలో ఉన్న మండల రైలు విస్తీర్ణాధికారుల వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం రైతులు 18 వేల 728 మంది ఉండగా, 12వేల 500మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆయన వివరించారు. మిగిలిన 6278 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని ఎఓ తెలిపారు. మండలంలో రైతుల స్పందించి ప్రతి ఒక్కరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే సబ్సిడీ4 పథకాలు అందుతాయని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలిపారు.

**పచ్చి రొట్ట ఎరువులు సద్వినియోగం చేసుకోవాలి.**

మండలంలోని రైతులు పచ్చ రొట్ట ఎరువులు విత్తనాలు వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ రైతులకు సూచించారు. పచ్చ రొట్ట ఎరువులు వాడకంతో నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరుగుతుందని, వాతావరణం లోని సత్తజని ని నేలలో స్థిరపరిచి పంటలకు అందిస్తుందన్నారు. భూమి నీటిని నిలువ ఉంచుకునే సామర్థం పెరుగుతుందన్నారు. నేల భౌతిక, రసాయన జీవ లక్షణాలు మెరుగుపడతాయని, కలుపు మొక్కల పెరుగుదల తగ్గుతాయి అన్నారు. అదేవిధంగా రసాయనిక ఎరువుల అవసరం కొంత మేర తగ్గుతుందని, పంట దిగుబడి , నాణ్యత పెరుగుతుందని ఎఓ వివరించారు. మండలంలోని రైతులు పచ్చ రొట్ట ఎరువులు విత్తనాలు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ రైతులను కోరారు.

## బైక్ స్టంట్లతో హల్‌చల్..

**టూ టౌన్ పోలీసుల కౌన్సెలింగ్, వార్నింగ్ విన్యాసాలపై**

**కఠిన చర్యలు : ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఇజాజుద్దీన్**

**మహబూబ్‌నగర్ క్రైమ్, జూన్ 4 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు రోడ్డు భద్రతలో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైకులతో ప్రమాదకర స్టంట్లు చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న యువకులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ స్టేటస్‌లలో బైక్ స్టంట్ల వీడియోలను పోస్టుచేస్తున్న వారినిపోలీసులు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజీలు, సోషల్‌మీడియా ఆధారాల ద్వారా ప్రమాదకర విన్యాసాలకు పాల్పడుతున్న యువకులను గుర్తించి టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఇజాజుద్దీన్ మాట్లాడుతూ రోడ్లపై బైక్ స్టంట్లు చేయడం వల్ల స్టంట్లు చేసే వారితో పాటు సాధారణ ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. యువత రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం గమనించిన పక్షంలో వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదకర స్టంట్లు, రీల్స్ లేదా వీడియోల రూపంలో సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


స్టంట్లు చేస్తున్న యువకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న టూటౌన్ పోలీసులు

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టులు దారుణం

**టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్**



**దామరగిద్ద, జూన్4 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా పర్యటన సందర్భంగా తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్‌ను దామరగిద్ద పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే పోలీస్ స్టేషన్‌కు తరలించి ముందస్తు అరెస్టు చేయడం బాధాకరమన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మా ణం, పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యల పరిష్కారం, జిల్లాకు రావాల్సిన నిధుల కేటాయిం పు వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే, జిల్లా పరిధిలో ఉండాల్సిన పంచాయతీరాజ్ ఎస్ఈ కార్యాలయం ప్రస్తుతం వికారాబాద్‌లో ఉండటం, దేవాదాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం మహబూబ్‌నగర్‌లో కొనసాగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాకు ఎస్పీ కార్యాలయం సహా ఇతర ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని అరెస్టులతో అణచివేయాలని చూస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గవినోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఉప్పునుంతల కెజిబివిలో ఇంటర్మీడియట్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఉప్పునుంతల, జూన్4 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల కెజిబివిలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం కోర్సులు భర్తీ చేస్తున్నట్లు కెజిబివి కళాశాల ప్రత్యేక అధికారి సైదా తెలిపారు. జూనియర్ కాలేజీ ప్రథమ సంవత్సరంలో కోర్సులు ఎంపిహెచ్‌డబ్ల్యూ ( మహిళా విభాగం) 40 సీట్లు, ఎంఎల్‌టి మహిళా విభాగం 40 సీట్లు ఉన్నాయని, పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలు అడ్మిషన్ పొందగలరని, అడ్మిషన్ కావలసిన వారు కెజిబివి ప్రిన్సిపాల్ సైదా ఉప్పునుంతల వారిని సంప్రదించ గలరని ఆమె వివరించారు. వివరాల కోసం 8497989506 సంప్రదించగలరని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## అతివేగంతో పల్టీలు కొట్టిన కారు

**స్వల్ప గాయాలతో తప్పిన ప్రమాదం**

**నవాబుపేట, జూన్ 4 ప్రభాతవార్త :** అతివేగంతో కారు అదుపు తప్పి రోడ్డుపై నుంచి దూసుకుపోయి చెట్టును ఢీకొట్టి 40 నుంచి 50 మీటర్ల దూరంలో రెండు పల్టీలు కొట్టి బోల్తా పడ్డ ఘటన మండల పరిధిలోని రుద్రారం ఫతేపూర్ గేటు దగ్గర చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చా కల పల్లికి చెందిన హ్యుండై కార్ లో రాత్రి 11 గం.ల సమయంలో మహబూబ్‌నగర్ నుండి చాకల్ పల్లికి వెళ్లే క్రమంలో డ్రైవర్ అతివేగంతో కారు నడిపి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రైతు పొలంలోని చెట్టును ఢీ కొట్టి రెండు పల్టీలు కొట్టింది. ప్రమాదవశాత్తు కారులో ఉన్న వారికి కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన బుధవారం రాత్రి జరగడంతో ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. క్షతగాత్రులు ప్రస్తుతం చిన్నపాటి గాయాలతో హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని కారు సాకలపల్లి వారిదిగా స్థానికులు చెబుతున్నారు. ఆ కారును ఇటీవలే 20 రోజుల క్రితమే తీసుకున్నారని సమాచారం. మిగతా విషయాలు తెలియాల్సి ఉందని గ్రామస్తులు సమాచారం ఇచ్చారు.

## ఏరియల్ సర్వే చేసిన ముఖ్యమంత్రి

**కృష్ణ, జూన్ 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం మండల పరిధిలోని సరిహద్దులో ఉన్న కుసుమూర్తి తంగిడి గ్రామాల మధ్య భీమా నదిపై ప్రతిపాదిత బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని గురువారం హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేశారు. ప్రాజెక్టు స్థల పరిస్థితులు, సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ సర్వే చేపట్టినట్లు మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మద్దతు తెలిపారు. భీమా నదిపై ఈ బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు సాగు, త్రాగు నీటి వసతి కూడా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండాలతో, కాంగ్రెస్ పార్టీ రంగుల కండువాలతో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం నుంచి తదుపరి నిర్ణయంపై వేచి చూడాలి.

## గాయకుడు బాల సుబ్రమణ్యానికి ఘన నివాళి

**జడ్చర్ల, జూన్ 4, ప్రభాతవార్త :** బాదేపల్లి పట్టణంలో విద్యానగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్, సంస్కార భారతీయ ఆధ్వర్యంలో ఎస్పీ బాల సుబ్రమణ్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్పి బాలసుబ్రమణ్యం తెలుగు జాతిని ఎప్పుడు మరువలేనిదని, కళారంగానికి ఎనలేని సేవలను కొనియాడారు. అనంతరం గాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని మాజీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య, నాగిరెడ్డి, సంస్కార భారతి జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రాధాకృష్ణ, సంగీత మాస్టర్ గౌడ్, బాలస్వామి, శంకరాచార్యులు, నటరాజు, వీరేష్, సత్యనారాయణ, ఆనంద్, కళాకారులు, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినోత్సవ వేడుకలు

**వెల్దండ, జూన్ 4 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి జన్మదినోత్స వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ చంద్ రెడ్డి పేరుపై ఉన్న కేకను కట్ చేసి ఒకరికి ఒక్కరు తినిపించుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, దిశా కమిటీ సభ్యులు మోతిలాల్‌నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, తక్కల్లపల్లి శేఖర్, శ్రీనివాస్ యాదవ్, నాగేశ్వర్ గౌడు, హమీద్, పుల్లయ్య, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, నాయకులు మల్లేష్ ముదిరాజ్, కాడురామ్, రమేష్, మదన్ గౌడ్, గోపాల్‌నాయక్, రామచంద్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణ




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

**మద్దూరు, జూన్ 4 ప్రభాతవార్త:** మద్దూరు మున్సిపాలిటీ పరిధిలో ని 2, 3, 4 వార్డులలో గురువా రం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. వార్డు ల అభివృద్ధికి సంబంధించిన అం శాలపై ప్రజల నుండి వినతులు, సూచనలు స్వీకరించారు. కార్యక్ర మంలో చైర్‌పర్సన్ ఢిల్లీకర్ సర స్వతి జనార్ధన్, వైస్ చైర్‌పర్సన్ ఓ. భాగ్య శ్రీ శంకర్ రెడ్డి, కమిష నర్ శ్రీకాంత్, 2వ వార్డు కౌన్సిలర్ నరసింహ, 3వ వార్డు కౌన్సిలర్ మౌనిక ప్రకాష్, 4వ వార్డు కౌన్సిలర్ గోపాల్, టౌన్ ప్రెసిడెంట్ వెంకట్రాములు, సెక్రటరీ నరసింలు, జనార్ధన్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్ణయించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఢిల్లీకర్ సరస్వతి జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో వార్డుల సమగ్ర అభివృద్ధి సాధించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# నిర్వాసితులకు అండగా ఉంటాం

**జడ్చర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలి**

**మీడియా సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల,జూన్4 ప్రభాతవార్త :** ఉదండాపూర్ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉం టుందని జడ్చర్ల ఎమ్మెల్యే జను39:పల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదండాపూర్ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం, అక్కడే నిర్వాసితులతో మాట్లాడుతారని తెలిపారు. ఉదండా పూర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ చెల్లిస్తామని స్పష్టం చేశారు. నిర్వాసితులను అత్యం త గౌరవప్రదంగా పునరావాసప్రాంతాలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినవిధంగా అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తామని పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్చర్ల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో పార్టీ సీన్లు పెద్ద ఎత్తున తరలివచ్చి జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఉదండాపూర్ నిర్వా సితుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి అన్ని రకాల సమస్యలు పరిష్కరించేందుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, నాయకులు బాద్మీ రవిశంకర్, సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ గౌడ్, వంశీ చారి తదితరులు ఉన్నారు.

# పటిష్ట బందోబస్తు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డి.జానకి ధరావత్

మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన పూర్త య్యే వరకు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వ హించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను కచ్చి తంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుం డా అన్ని విభాగాల అధికారు లు సమన్వయంతో పనిచేయా లని ఆదేశించారు. భద్రతా చర్యల్లో నిర్లక్ష్యానికి తావుల ేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.ఈ బందోబస్తు విధుల్లో మొత్తం 1406 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొంటున్నారు. వీరిలో ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, 16 మంది డిఎస్పీలు, 43 సిఐలు,ఆర్ఐలు, 94 మంది ఎస్ఐలు, 315 మంది, హెడ్ కానిస్టేబుల్, ఏ ఎస్ ఐ లు, 614 పోలీస్ కానిస్టేబుళ్లు, 124, మహిళా కానిస్టేబుళ్లు,195 హోంగార్డులు ఉన్నారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ బాలకోటి, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్ల తర్వాత సీఎంకు ప్రాజెక్టులు గుర్తొస్తున్నాయా?

## - రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే : మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

**వెల్దండ,జూన్ 04 ప్రభాతవార్త:**కృష్ణానదిలో మన వాటా పోతుం దని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొంతు ఎత్తితే భయపడి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారే తప్ప మరొకటి కాదని ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల తర్వాత సీఎం రేవంతకు ప్రాజెక్టులు గుర్తుకొస్తున్నాయా అని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నా రు. వెల్దండ మండల కేంద్రంలోని చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన అవగాహన సద స్సు కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సభ్యత్వ నమోదు నాగర్ కర్నూల్ ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాసులు, రజిని సాయి చందులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని లేకుంటే ఓట్లు గల్లంతయ్యే ప్రమా దం ఉందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరా మరక్ష అని, కేసీఆర్ దురదృష్టితో విద్యుత్ సంక్షోభం నుంచి రాష్ట్రా న్ని గట్టెక్కించారని, తాగునీరు, సాగునీరు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సబండవర్గాల సంక్షేమం కోసం అన్ని విధాల కృషి చేశారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ప్రజలను విస్మరించిన పార్టీ కాంగ్రెస్ అని, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలపై సీఎం రేవంత్ నోరు మెదపలేదని దుయ్యబట్టారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారన్నారు.

**ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, కల్వకుర్తి వరకు మెట్రో తీసుకొని రావాలి... మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాజెక్టులతోపాటు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి మూడులక్షల ఎకరాలకు సాగునీరు అందించా లని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. అదేవిధంగా రాయదుర్గం నుండి శంషాబాద్ మీదుగా కల్వకుర్తి వరకు మెట్రో రైలు తీసుకొనిరావాలని ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. గత సీఎం కేసీఆర్ కందుకూరు వరకు మెట్రోకు అనుమతులను శాసనసభలో ప్రకటించారని అట్టి అనుమతులను అమల్లోకి తీసుకురావాలన్నా రు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్‌జూపల్లి భాస్కర్ రావు, మాజీ జెడ్పీటిసి విజితారెడ్డి,మాజీఎంపీపీ నిర్మల శ్రీశైలం, గోవర్ధన్,రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి, విజయ్ గౌడ్, గంప వెంకటేష్,అనిల్‌కుమార్,వెంకటయ్య గౌడ్,జంగిలి నిరంజన్, జోగ య్య,జంగిలిభీమయ్యగౌడ్, అంజి, గండికోట రాజు, పోలే అశోక్, ప్రసాద్, ఆనంద్ తోపాటు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రత

**- సీఎం పర్యటనకు 350 మందికి పైగా**

**పోలీసులతో పటిష్ట బందోబస్తు**

**- సీఎం కుమ్మెర పుంప్ హౌస్ కార్యక్రమం**

**ఇన్‌చార్జి వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్**



సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూన్4 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లాలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు సీఎం కుమ్మెర పుంప్ హౌస్ కార్యక్రమం ఇన్‌చార్జి వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ తెలిపారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బం ది ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉం డాలని హెచ్చరించారు.నాగర్‌కర్నూల్‌జిల్లా బిజినపల్లి కుమ్మెర పుంప్ హౌస్ సందర్శన కార్యక్రమం సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖజీవన్ రెడ్డి పంక్షన్ హాలులో కుమ్మెర పుంప్ హౌస్ కార్యక్రమ ఇన్‌చార్జి వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ పోలీసు అధికారులకు పటిష్టమైన బందోబస్తు గురించి దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుములరేవంత్ రెడ్డి కుమ్మెర పంప్ హౌస్‌ను పరిశీలించేం దుకువస్తున్న సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘ టనలు జరగిన, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ పోలీసు అధికారులను హెచ్చరించారు.మొత్తం బం దోబస్తును 03 సెక్టార్లుగా విభజించడం జరిగిందని వివరించారు. ఎస్పీలు 01, అడిషనల్ ఎస్పీలు 01, డిఎస్పీలు 03, సిఐలు 07, ఎస్ఐలు 23ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్ 57 కానిస్టేబుల్స్/ మహి ళ హోంగార్డు 253 స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్ స్క్వాడ్/ సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 350మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశామని ఎస్పీ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ కార్యక్రమమని, భద్రతా నిర్వహణలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీ సు అధికారి, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో తమ బాధ్యతలను నిర్వ ర్తించాలన్నారు. విధుల సమయంలో సెల్‌ఫోన్లు చూస్తూ, ఇతర వ్యక్తిగత పనుల్లో నిమగ్నమవుతూ విధులను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పాయింట్ వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండి, పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా పరిస్థితులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. భద్రతా విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణ, సమయపాలన, అప్రమత్తత అత్యంత కీలకమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూనే భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు. ప్రతి అధికారి, సిబ్బంది తమ బాధ్యతను గుర్తించి ఒక బృందంగా సమన్వయంతో పనిచేస్తేనే కార్యక్రమం విజయవంతమవుతుందని పేర్కొన్నారు. విధుల సమయంలో నిర్లక్ష్యం, క్రమశిక్షణా లోపం, బాధ్యతారాహిత్య ప్రవర్తన లేదా ఆదేశాలను ఉల్లంఘించినట్లు గుర్తించిన అధికారులపై, సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ అదనపు ఎస్పీవెంకటేశ్వర్లు, కల్వకుర్తి డిఎస్పీ, వెంకటరెడ్డి, నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, కొత్తకోట సీఐ, రాంబాబు, వనపర్తి సిఐ రత్నం, నాగర్‌కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజలకు అందుబాటులో కోర్టు నిర్మించాలి

**స్థల ఎంపికలో ప్రభుత్వానికి విజన్ లేదు**

**న్యాయవాదుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు**

**పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ**



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**గద్వాల,జూన్4, ప్రభాతవార్త :** జిల్లా కోర్టు సముదాయం ప్రజలకు అందుబాటులో ఉండే, భద్రతా, రవాణా సౌకర్యాలు కలిగిన ప్రాం తంలో నిర్మించాలని, వ్యక్తుల ప్రయోజనాల కోసం అనువుకాని ప్రాం తాలను ఎంపిక చేయడం సరైంది కాదని మహబూబ్‌నగర్ పార్లమెం ట్ సభ్యురాలు డీకే అరుణ అన్నారు.గద్వాలలో నిర్వహించిన బీజేపీ శిక్షణతరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె, తన ప్రసంగంలో జిల్లాకోర్టు స్థలవివాదంపై స్పందించారు.గద్వాల అభివృ ద్ధి అంశాల్లో ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులకు సరైన దూరదృష్టి (విజన్) లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు.గద్వాలలోపేదలకోసం సేకరించిన 78ఎకరాల భూమి ని తరువాత మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, కేంద్రీయ విద్యాల యం వంటి సంస్థలకు కేటాయించారని ఆమె పేర్కొన్నారు. వాస్తవా నికి ఇటువంటి విద్యా, వైద్య సంస్థలు ఎర్రవల్లి చౌరస్తా వైపు అభివృ ద్ధి చేయాల్సిందని అభిప్రాయపడ్డారు.ఇప్పుడు జిల్లా కోర్టు సముదా యాన్ని కూడా ప్రజలకు అందుబాటులో లేని ప్రాంతంలో నిర్మించేం దుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. అనంతపురం గుట్టల వద్ద ఎంపికచేసిన స్థలంపై స్థానికంగా అనేక అభ్యంతరాలు ఉన్నా యని,కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆప్రాంతంపై పట్టుబ డుతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయని తెలిపారు. జిల్లా కోర్టు భవనం జిల్లా కేంద్రానికి దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉండాలా? కోర్టుకు వచ్చే న్యాయవాదులు, కక్షిదారులు, సిబ్బంది భ ద్రత, రవాణా, అందుబాటు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.జమ్మలమ్మ ఉత్సవాల సమయంలో నెలల తరబడి ట్రా ఫిక్ సమస్యలు ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో కోర్టు కార్యకలాపా లు ఎలా సాగుతాయి?" అని ఆమె ప్రశ్నించారు. జిల్లా కోర్టు స్థల అంశంపై చర్చించేందుకు న్యాయవాదులు తనను కలిశారని, వారి ఆందోళనలను విన్నానని తెలిపారు.న్యాయవాదుల న్యాయమైన డి మాండ్లకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చానన్నారు.జిల్లా కో ర్టు సముదాయం నిర్మాణం విషయంలో ప్రజల విస్తృత అభిప్రాయా న్ని ప్రభుత్వానికి తెలియజేయాలని, బీజేపీ నాయకులు మరియు కా ర్యకర్తలు ఈఅంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలా గేపార్టీ తరపున జిల్లాకలెక్టర్‌ను కలిసి గద్వాల పట్టణానికి సమీపం లోనే కోర్టు నిర్మాణం జరిగేలా ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయా లని సూచించారు.కోర్టు నిర్మాణం అంటే కేవలం భవనం కాదు... ప్రజలకు అందుబాటు, భద్రత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచిన నిర్ణయం కావాలి" అని డీకే అరుణ స్పష్టం చేశారు.

# సమన్వయంతో గ్రామాభివృద్ధి చేసుకోవాలి

**గ్రామసభల్లో ఎంపీడీవో జయరాం నాయక్**

**పథకాలు లబ్ధిదారులకు చేరేలా చర్యలు**



గ్రామసభల్లో మాట్లాడుతున్న ఎంపీడీవో జయరాం నాయక్

**నవాబుపేట,జూన్ 4 ప్రభాతవార్త :** ప్రజా పాలనలో భాగంగా మండల వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించే క్రమంలో బట్టోనిపల్లి తాండ గ్రామాల సమస్యలపై అధికారులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి పరి ష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రతి పథకం లబ్ధి దారులకు చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామస్థు లు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక గ్రామసభల ద్వారా ప్రజల అవసరా లు నేరుగా తెలుసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయడం సాధ్యమవుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలియజేస్తూ పలు అంశాలపై చర్చించారు. వర్షాకాల సంసిద్ధత (పారిశుద్ధ్యం, కాలువల పూడికతీత, పొదల తొలగింపు, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా (పైప్ లైన్ లీకేజీలను అరికట్టుట, త్రాగు నీరు కలుషితము కాకుండ తగు చర్యలు గైకొనుట) ఘన వ్యర్థాల నిర్వ హణ,ఎస్ఎండబ్ల్యు 2026పై చర్చ,జల సంరక్షణ మన సంరక్షణ (వర్షపు నీటి సంరక్షణ)మొక్కల నాటుటకు ఏర్పాట్లు, వ్యవసాయ పంటల వైవిధ్యీకరణ,ఇతర శాఖాపరమైన అంశాలకు సంబంధించి, ప్రత్యేక గ్రామసభలలో చర్చించారు. కార్యక్రమంలో బటోన్ పల్లి తండా సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో శిశువు మృతదేహం



కాలువలో లభ్యమైన శిశువు మృతదేహం

**నారాయణ పేట, జూన్ 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి రోడ్డు సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద ఉన్న కాలువలో గుర్తుతెలియని మగ శిశువు మృతదేహం లభ్యమైంది. స్థానికులు కాలువలో మృతదేహాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శిశువు వివరాలు ఇంకా తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలోనే వనపర్తిని మోడల్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే వనపర్తిని ఆదర్శ నియో జకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ప్రజాపాలన 99 ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమాన్ని గురువా రం కర్రెమ్మ గుడి వద్ద అధికారులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే నామినేషన్ దాఖలు చేయకముందే తాను ప్రజలకు సెల్ఫ్ డిక్లరేషన్ ప్రకటించానని గుర్తు చేశారు. రాజకీయాల్లోకి ఆస్తులు కూడగ ట్టుకోవడానికి రాలేదని, ప్రజలకు సేవకుడిగా పనిచేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు.అధికారం ఉందనే అహంకారంతో పేదల భూములు, ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ భూములు, ట్రస్ట్ భూము లు,గుట్టలను ఆక్రమించుకోవడం అప్రజాస్వామిక చర్య అని ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఆస్తులను కాపాడటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యమని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెడతామని ఆయన వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికై అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. డిసెంబర్ 7 2023న ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే మొదటగా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీలో ఉచితబస్సు ప్రయా ణం చేసేందుకు మొదటి సంతకం చేసిందన్నారు. ఆర్టీసీలో మహిళలు ఉచిత ప్రయాణానికి ఒక్క వనపర్తి జిల్లాలోనే ఇప్పటివరకు రూ.30.29 కోట్లు ఆర్టీసీ యాజమాన్యానికి ప్రభుత్వం ధర చెల్లించడం జరిగింది అన్నారు. ఆరోగ్య భీమాను రూ.5లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని అదేవి ధంగా జిల్లాలో 30 వేల తెల్ల రేషన్ కార్డులు కొత్తగా ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి తెల్ల రేషన్ కార్డుపై ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వము విద్యా వైద్యానికి తొలి ప్రాధాన్యం ఇచ్చిందని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, అల్పాహారం, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు 6000 మంది కొత్త టీచర్లకు నియామకం చేసినట్లు తెలిపారు. జిల్లాలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో రూ. 207 కోట్ల వ్యయంతో 500 పడకల ఆసుపత్రి మంజూరీ చేసినట్లు చెప్పారు. ఐ.టి.టవర్, పాలిటెక్నిక్ కళాశాల భవనానికి పూర్వ వైభవం తీసుకురావడానికి రూ. 10 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో రూ.70 కోట్ల వ్యయంతో సి.సి రోడ్లు వేయడం జరిగిందని, మరో రూ.30 కోట్ల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పుర కౌన్సిలర్లు శరవంద, వెంకటేశ్వర్లు, పాకనాటి కృష్ణ, మురళి సాగర్, నిర్మలమ్మ, అయేషా సిద్ధిఖి, సౌమ్య, ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్, మెప్మా, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ పలువురు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డకు డాక్టరేట్



ముడావత్ రవిని అభినందిస్తున్న దృశ్యం

**గోపాల్ పేట, జూన్ 4 ప్రభాతవార్త :** గోపాలపేట మండలం బుద్దారం లక్ష్మీ తండాకు చెందిన ముడావత్ రవి నాయక్ హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో "డాటా డ్రైవన్ అప్రోచ్చస్ యూసింగ్ ఎక్సప్లయినబుల్ ఏవన్ ఫర్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్."విషయంపై పరిశోధన చేసి పీహెచ్ డీ డాక్టరేట్ పట్టా పొందాడు...